1940




sakhiyaa.com

“This Page is Intentionally Left Blank”

sakhiyaa.com

# పాత్రలు: కాలచక్రం

ప్రసాద్ : బందా కనకలింగేశ్వరరావు

సిద్ధుడు : నాట్యకళాప్రపూర్ణ ముంజులూరి కృష్ణారావు

న్యాయమూర్తి : నెల్లూరి నాగరాజారావు

గోపీనాథ్ : తూములూరి శివకామయ్య

కొత్వాలు : రామినేని కోటీశ్వరరావు

రామదాస్ : విద్వాన్ నటేశం

ఓడసరంగు : కాశీ చెంచు

గోవిందు : దొడ్ల సుబ్బరామిరెడ్డి

ఠాణాదారు : జి. రమణారెడ్డి

శాంత : లక్ష్మీరాజ్యం

తార : ఉమాదేవి

శారద : కుమారి వేదం

సంపూర్ణ, దమయంతి, మోహావతి, కృష్ణవేణి, రాజేశ్వరి, ఇంకా అనేక నటీనటులు పాల్గొనియున్నారు.

sakhiyaa.com

# కాలచక్రం

## కథా సంగ్రహం

---

పేరుప్రశస్తులగన్న కాకతీయ సామ్రాజ్యం పతనమందింది. అంతః కలహాలెక్కువై విశాలాంధ్రం విచ్ఛిన్నమై చిన్న చిన్న రాజ్యాలుగా చీలి పోయింది. అరాచకమూ అంతులేకుండా ప్రబలింది. ఐనా దూరదృష్టి గల దేశభక్తులు ప్రవాసంలోఉన్న ఆంధ్రసార్వభౌముని తిరిగి సింహాసన మెక్కించటానికి విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. అడుగడుక్కీ విఘాతాలే. ఈ ప్రయత్నాలలో నిమగ్నులైన వారిని చెరపెట్టి మహాదారుణంగా దండించుతున్నయి క్రొత్త ప్రభుత్వాలు. రాజకీయ నిర్బంధితులు ఆనాడు కూడా అండమాన్సుకన్నా ఘోరంగా ఉన్న చెరసాలల్లో మ్రగ్గాల్సి వచ్చింది. ఎన్నో హింసలకులోనైనారు. ఐనా పట్టుదలనుమాత్రం వదల్లేదు. ఆంధ్రసామ్రాజ్యాన్ని పునర్నిర్మించాలనే దృఢనిశ్చయంతో స్థిరసంకల్పంతో ఆంధ్రవీరులు కృషిచేస్తూనేఉన్నారు. బంగాళాఘాతంలోని ఏకాంత ద్వీపంపై కాలంగడుపుతోంటున్న సార్వభౌమునితో పన్నాగాలను పన్నుతూనే ఉన్నారు.

వీరందరిలో ముఖ్యుడు గజలక్ష్మి ఓడసరంగు. కార్యసాధన కవసరమైనధనాన్ని సంపాదించటానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నాడు. ఈ అన్వేషణలో ఇతనికో సిద్ధుడుసాయపడ్డాడు. ఇతనికి తెలుసు పదిల పరచబడిన ధనం ఆచూకీ. కాని సిద్ధుడు సరంగుకి దూరమైనాడు. వారి సమాలోచనలకు సరియైన అవకాశం దొరకలేదు. అంచేతనే సరంగు కార్యాచరణకు దిగలేక పోయాడు.

sakhiyaa.com

విధివైపరీత్యాన్ని ఎదుర్కోటం ఎవరితరం? మాతృదేశానికి తిరిగి వస్తుండగా మంచంపట్టాడు. విషజ్వరం. జీవింతుననే ఆశలేదు. తన విశ్వాసపాత్రుడగు ప్రసాద్‌ను పిలచి తన అంత్యసందేశాన్నొసగి, ఆరహస్య ధనమును సాధించేమార్గాలు వివరించాడు. గజలక్ష్మికి అతన్నే సరంగును చేసి ప్రాణాలువిడిచాడు.

ప్రసాద్ యువకుడు. ముందుతాను చేయాల్సిన మహత్కార్యాలు ఎన్నో ఉన్నాయని అతని నమ్మకం. అంతేగాదు జీవితమాధుర్యాన్ని గ్రోల ఉవ్విళ్లూరుచున్నాడు. మాతృభూమిని చేరగానే తాను మనసార ప్రేమించిన శాంతను పెండ్లాడి, సరంగొసగిన సందేశాన్ని అనుసరించి సామ్రాజ్యాన్ని స్థాపించటానికి నిరంతర కృషిచేయాలని దేశ ధన్యత గాంచాలని, అతని ఆశ. ఆశయంకూడా.

ఆడ పోయిన తీర్థం ఎదురయ్యే అదృష్టం ఈలోకంలో ఎందరికుంది? అందులో ప్రసాద్ ఒకడు కాలేదు. అతడూహా ప్రపంచంలో నిర్మించుకున్న సౌధాలన్నీ గోపీనాథ్ సృష్టించిన భూకంపానికి కూలిపోయాయి.

నాటకంలో అంతర్నాటకం-దానికి కథా నాయకుడు గోపీనాథ్. అవినీతి అపరావతారం. నీచత్వానికి నిలయం, అతని హృదయం. దేశభక్తుడే, దేశం తన కుపయోగ పడేంతవరకూ! అధికారవాంఛకు అంతు ఏదీ? అందుకే గజలక్ష్మి రాకను అంత ఆతురతతో నిరీక్షించుచున్నాడు. దాని సరంగుకు ఆ రహస్య ధనానికి సంబంధించిన వివరాలు తెలిసాయని గ్రహించాడు. పడవ ఒడ్డు చేరింది. ఆశ్చర్యం; అంతకుమించిన ఆశాభంగం; ఈ రెంటిని మించింది అసూయ. ప్రసాద్ సరంగు అవటం చూచి సహించలేకపోయాడు. సర్వనాశనం చేయాలని సంకల్పించుకున్నాడు. అందుకు అవసరమైన భోగట్టాను సంపాదించటానికి ప్రసాద్ అనుచరుడైన రామదాస్ చేపట్టాడు అతనిద్వారా పాతసరంగు ప్రాణాలువిడుస్తూ తన సర్వస్వాన్ని ప్రసాద్‌కు

Sakhiya.com

ఇచ్చాడని తెలుసుకున్నాడు. వాటిలో ధనానికి సంబంధించిన పత్రాలుంటాయని అతడి అనుమానం. వాటిని పొందటానికి శాంతద్వారా ప్రయత్నం చేసాడు. కాని శాంత ఎవరు? ప్రసాద్ ప్రేయసి. అతని అర్ధాంగికూడా కాబోతున్నది. తన జీవితం అతని నావకుచుక్కాణి కావలెనేగాని లంగరు కాకూడదని ఆమె సంకల్పం.

దురాశదుఃఖం చేటు! ఒకే గుండుతో రెండింటినీ సాధించుదామనుకున్నాడు గోపీనాధ్. ప్రయత్నాలు విఫలమైనాయి. అవమానాలకులోను కావల్సివచ్చింది. ప్రసాద్ చేతుల్లో దేహశుద్ధికూడా అయింది.

తోక తొక్కిన పాము! పసిపట్టకుండా ఉంటుందా? పట్టిన తరువాత పగ సాధింపదా?

ప్రసాద్ పెండ్లి... పీటలపై కూర్చొని మంగళసూత్రం కట్టనున్నాడు. "ఆగు...ఆగు" పోలీసువారికేకలు. రాజద్రోహ నేరంక్రింద అరెస్టు. అనంతరం ద్వీపాంతరవాస శిక్ష. రాజద్రోహినిపట్టించి నందుకు గోపీకి సుబేదార్ ఉద్యోగము.

ప్రసాద్‌ను చెఱశాలకంపినా - కసితీరలేదు. సుబేదారైనా ఆశ అంతరించలేదు. ఎలాగైనా ఆ ధనం ఆచూకి సంపాదించి తానే సార్వభౌముడు కావాలని గోపీ ఆశ. శాంతను చెరపట్టాడు. వివరాలకోసరం దినమూ - హింసించుతూనే ఉన్నాడు. పెండ్లి చేసుకోమని బలాత్కరించటం మానలేదు.

ఈ విధానం తారకు నచ్చలేదు. అంతవరకూ ఎంతగానో ప్రేమించుతూ వచ్చిన గోపీపై అసహ్యం కల్గింది. తన్నాతడు వివాహం చేసుకోడని తేల్చుకున్నది. గోపీనుండి తన్ను తాను రక్షించుకోవాలి. తానను భవించినట్లే ఇకముందు అనేక బాధల అనుభవించాల్సిన శాంతనూ కాపాడాలి. శాంత జీవితం మరీ దుర్భర మైంది.

5

చెరశాలల్లో ప్రసాద్ జీవితమూ అలాగే ఉంది. కాలమెప్పుడూ ఒకలాగే ఉంటుందా? ప్రసాద్ కష్టాలనుండి గట్టెక్కే రోజు వచ్చింది. అతనితోపాటే చెరసాలలో మ్రగ్గుతూ ఉన్న ఒక సిద్ధుడు జైల్లోనుంచి తప్పించుకు పారిపోవటానికి గోడ త్రవ్వాడు. ఇవతలిది ప్రసాద్ గది. ఇద్దరూ చేరారు; బయటికి పోవటానికి ఎత్తులు వేసారు. ఈలోపల్నే ప్రసాద్ అతన్నుంచీ ఆరహస్య ధనం ఆచూకీ గ్రహించాడు. బయటపడటానికి సొరంగం త్రవ్వుతుండగా సిద్ధుడు మరణించాడు. అతని మరణం ప్రసాద్‌కు స్వాతంత్ర్యం ఇచ్చింది. చెరసాలనుండి బయటపడ్డాడు; ధనాన్ని సాధించాడు. మారువేషంతో మాతృభూమి చేరుకున్నాడు.

రాజా రామేశ్వర్ ఒక పెద్ద కోటీశ్వరుడు. ప్రసాద్‌ను అన్యాయంగా శిక్షించిన న్యాయమూర్తి, కొత్వాల్, గోపీనాథ్ లకు పాఠం చెప్పాలనుకున్నాడు. చెప్పాడుకూడా. గోపీమాత్రం ప్రసాద్‌పై బూనిన పగవదల్లేదు. తిరిగి ప్రసాద్‌పై నేరారోపణ చేసి కోర్టుకెక్కించాడు.

ప్రసాద్ మళ్లా గోపీనాథ్ కుట్రల ఫలితాన్ని అనుభవించాడా?

వివాహమండపం నుండి "వనవాసానికి" వెళ్లిన శాంత ఏమైంది?

మాయమాటలకు మోసపోయి జీవితాన్నంతా వృథాచేసుకొని తుది నిమిషంలో గోపీని ధిక్కరించిన తార జీవించ గలిగెనా?

ఈ రాజా రామేశ్వర్ ఎవరు? అతని ఆశ లీడేరినవా?

ఇందరి జీవితాలను ఇలా భగ్నంచేసి ఇంతపాపాన్ని ఒడిగట్టుకున్న గోపీనాథ్‌కు ప్రతీకారం ఏమీ లేదా?

రహస్య ధనందొరికింది! మరి ఆంధ్రసామ్రాజ్య పునర్నిర్మాణం ఏమయింది?

Sakhiyaa.com

# పాటలు—పద్యములు

1. కోరస్ సాంగ్ (నావికులు) భూప్ - త్రితాళ్

ప్రసాద్ : } మరోప్రపంచం మరోప్రపంచం
బాలుడు : } మరోప్రపంచం పిలిచింది

నావికులు :—పదండి ముందుకు పదండి తోసుకు
పోదాం పోదాం పై పైకి (మ)

ప్రసాద్ :—కదం తొక్కుతూ పదం పాడుతూ
హృదాంత రాళం గర్జిస్తూ

నావికులు :—పదండి పోదాం వినబడలేదా మరోప్ర
పంచపు జలపాతం

ప్రసాద్ :—నదీనదాలు అడవులు కొండలు ఎడారు
లా మన కాటంకం

నావికులు :—పదండి ముందుకు పదండి తోసుకు
పోదాం పోదాం పై పైకి

ప్రసాద్ : } మరో ప్రపంచం మహాప్రపంచం
బాలుడు : } ధరిత్రి నిండా నింపండి

ప్రసాద్ :—సత్తురుమండే శక్తులు నిండే నావికు
లారా రారండి

నడుంకట్టుక చూస్తారేం కనబడలేదా
మరోప్రపంచపు అగ్నికిరీటపు నిగనిగలు

sakhiyaa.com

హోమజ్వాలల భుగ భుగలు

అందరు :—పదండి ముందుకు పదండి తోసుకు
ప్రభంజనంవలె హోరెత్తండి

నావికులు :—మరో ప్రపంచపు ఢంకా ధ్వానం
విరామ మెరుగక మ్రోగింది

అందరు :—హరోం హరోం హర హర హర హర హర,
హరోం హరాయని కదలండి

నావికులు :—పదండి ముందుకు పదండి తోసుకు
పోదాం పోదాం పైపైకి

2. పాట :— కాఫీ - దాద్రా.

శార :—మదికిటులీ ముదమేలా
మనోహరా మాటలలోగల లీలా
పలుకులగల భావములే
ప్రాణములో పడతికోర
చూపులలో గల రూపే
మదిలో జీవము నాహా
ఇదేసుమా ప్రేమములో - గల శోభా
తలపులిదే వలపులివే కలలునివే పలుకేలా (మ)

3. ప్రసాద్: శాంత:— పాట హిందూస్తాని కాఫీ-ఆదితాళం.

శాంత :—సంద్రము జోరున కేరుచుపాడే
సుందరగాన మెదో ? (సం)

ప్రసాద్ :—వేరికనేదీ ప్రేమపు పాటే
హా వినరాదా (వే)

sakhiyaa.com

శాంత :—దేవునిమాటా అమృతపు తేటా

ప్రసాద్ :—ప్రేమన నిదియే వలపుమాటా

శాంత :—జీవనములగల సొగసిది కాదే

శాంత : } జీవనమే ప్రేమగదా ([illegible])
ప్రసాద్ : }

4. శాంత: చెలికత్తెలు:— సారంగ్ - ఆదితాళం.

చెలులు : } తేటి నీకది సాటి
శాంత : } పువ్వు తీవలలో జీవనంబు ఆహా (తే)

శాంత :—సూనవాసనలు భూపాడిపూత
తేనెలనోలలో లో - యని యూత

చెలులు :—ప్రేమమోహమున కొనవుబాధా
గానము ఒకటే జీవనగాథ

శాంత :—గానము నూతన ప్రాణము ఆహా
నీజే కాదే నీటుగుజన్మ (తేటీ)

5. పాట :— మధ్యమావతి - ఆదితాళం.

చెలులు :—కోరినవాడే మారునిజోడే
కొడదవా నీ సుఖమూ
ఏదో తలచుక నీ మగడూ
ఏమో తహ తహ పడెడూ
జాబిమి కేలా సరుదుటచాలే
సరిలే యీ వగలూ
పూవులతో వేసెదవా ?
పేరున నే పిల్చెదవా ?

sakhiyaa.com

అదో అదో అరుంధతీ హా హా

హా హా పదా పదా (కో)

6. డ్యాన్సు పాట :— జంఝూటి - ఆదితాళం.

తార :—సామి కరుణా కలుగ దేమో

ప్రేమనుభవే దొరక దేమో (సా)

హృదయకుసుమా పరిమళములే

విభునకుగొని నామదిని గనవా (సా)

7. పాట :— బిలహరి - ఆదితాళం.

గోవిందు :—నిరు పేదకు కాలము కాదు

నరలోకములో న్యాయములేదు (నిరు)

గ్రాసములేకే కష్టము జెందు

రోగములకే గాసిని జెందు

కూటికిలేక గుడ్డకుగాక

పాటుబడిన ఫలమే లేదు (నిరు)

8. పాట :— నాదనామక్రియ - ఆదితాళం.

శాంత :—నా ప్రసాదుని నాకు

జూపింపవా

కన్నైన ఖైదులో పెట్టించవా

కృపలేదా

దయరాదా

దయాళో కృపాళో (నా)

sakhiyaa.com

9. పాట :— హిందూస్తాని తోడి - త్రిపుట

ప్రసాద్ :—నా జన్మ భూమేదిరా ? దైవమా
నాముద్దు తోటేదిరా
నా కోకిలమ్మేది - నాపూలమేడేది
నారాణి వీణేది నావలపు తోటేది దైవమా
నాయేటి లంకేదిరా దైవమా
నాజీవ నౌకేదిరా
నా మేను పొంగేది నామనసు పరుగేది
నాగస్వరమ్మేది నాయాల పాటేది
యేనాటి కథలాయెరా దైవమా
ఈ జీవ మెట్టులాయెరా (నా

10. డ్యాన్సు పాట :— మాండ్ - త్రితాళ

నాట్యకర్తె :—అనుమానము మానవుపోరా
ననుమానక పోరే దేరా సరి (అను
మనమారదు లేవే గోలా
వినుమారడి సేయుట మేలా (అను
ననుజేరగ కోరెడి దెవరో
కనలే విక నేమన నారా.
మొనగాడవు నీవే లేరా
నిను బోలిన వారిక లేరా। (అను

11. త్రాగుపోతు :— పా

మితారీ, తేనెకతారి, నారి, మితారీ
చిటికలో రావే, మేరే ప్యారీ

sakhiyaa.com

మొగము చూపావు - కోపమేలా
తగదు నామీద చిన్నదానా

12. శాంత :— పద్యం

॥ నమ్మితి నామనంబున సనాతనులైన
యుమామహేశులన్
మిమ్ము బురాణ దంపతుల మే
లుభజింతు గదమ్మ మేటి పె
ద్దమ్మ, దయాంబురాశివి గదమ్మ
హరింబతి జేయుమమ్మ నిన్
నమ్మిన వారికెన్నటికి నాశము లేదు
గదమ్మ యీశ్వరీ !

13. ఖైదీ:—

ఏడాది కోడిపిల్ల
గంపకింద కప్పెడితే
"అ - అ" అంటాదీ
సవ్వారి బండ్లమీద
సాగెళ్లి నంటాది
పసుపు కుంకాలనయినా
ఒల్లుకుంట నంటదే (౨)

కృష్ణా గోదావరిల్లోను
తానెమాడదా నంటదే

అచ్చమ్మ నీమగడు

మచ్ఛావతారుడై పైనుండి

పప్పారుకు తున్నాడే (ఏ)

14. యోగానంద స్వామి :— పద్యం — రాగరహితం.

గీ॥ తెలుగు నదులెల్ల పొంగెత్తి ప్రళయవారి

కరలిపడి తెల్గునేల మునిగించనిమ్ము

నేటితో, నస్వతంత్రతా నిలయమైన

ఈ బ్రదుకు తెల్గువారు భరింపలేరు.

15. ప్రసాద్ :— పాట.

ఏ దేశమేగినా ఎందు కాలిడిన

ఏపీఠ మెక్కినా ఎవ్వ రెదురయినా

పొగడరా నీజన్మభూమి భారతిని

నిలుపరా నీ జాతినిండు గర్వమ్ము

లేదురా యిటువంటి భూదేవియెందు

లేదురా మనవంటి ధీయలింకెందు

ఓడల జెండాలు ఆడునందాక

నరుడు ప్రాణాలతో నడచునందాక

అందాకగల యీ అనంత భూతలిని

మనభూమి వంటి కమ్మని భూమి లేదు (ఏ)

16. ప్రసాద్ :— పద్యం — మాల్కోస్.

సీ॥ ఆంధ్రకిశోర సింహాలు గర్జలతోడ
రణకేళి నేర్చెడి రచ్చపట్లు
అమృతకావ్యాల శౌర్య శాస్త్రభావాలు
మనగుండెలకు జొన్పు మధురపాట
తనయమంగులకు దీవెనలిచ్చి దగ్గయ
మ్మలకన్న వీరమాతల తలంపు
వీరయోధులు విజృంభించి మాగధ పాండ్య
రాజ్యాలు గొన్న వజ్రాలయుగము
కాలచక్ర పరిభ్రుణ్ణ కమ్ములైన నేమి ?
యీనాడే మరల సృష్టింప గలము
కాంచుమా ! అస్వతంత్ర దుఃఖమ్ము బాసి
రాజ్యవిభవమ్మునాంధ్ర సామ్రాజ్యలక్ష్మి.

17. రామదాస్ : పద్మ :— డ్యూయెట్ పాట.

రామదాస్ :— రావణుడు రంభనూ గోవిందారామా
చెయ్యిబట్టుక లాగనూ గోవిందారామా

పద్మ :— రంభ రావణునంత గోవిందారామా
ముక్కాడ దీనను గోవిందారామా

రామదాస్ :— రావణుడు రంభనూ గోవిందారామా
ముద్దెట్టు కొంటెనూ గోవిందారామా

పద్మ :—రంభ రావణునంత గోవిందారామా
తలపగులగొట్టెనూ గోవిందారామా

18. శాంత :— ఆసావేరి – పద్యం

సీ॥ దిక్కు మొక్కు లేక దీనరాలై దురపిల్లు
తల్లిని పరలోక మనిపినావు
రాతిగుండెల పాపి రాకాసి యీ గోపి
యింటనే నన్ను బంధించినావు
తొలి మొగ్గతలపులే తులకించు నదనలో
వలపు తీవెను త్రుంచివైచినావు
వలపించి, వలచి జీవ ప్రేమ నర్పించు
ప్రియుని బంధించి నిర్జించినావు
ఇన్ని శిక్షలు చాలవా? యింక నేమి
కఠినశిక్షా స్మృతులు జూడగలవు దేవి
అంతిమంబగు శిక్ష నా యంతనేను
యిపుడు విధియించుకొందు నీకేల శ్రమము.

19. శాంత :— పాట.

ప్రేమతోడుతా ఆ రోజు –
నా నాథు చేతిలో
పూజ్యవై నావుగా
నీవు మంగళ సూత్రమా
నామనవి వినవా దేవా

నీమదిలో జాలియె లేదా ?
చెట్టున బతికే పిట్టలకన్నా
హీనమకానా కావవి దేలా
నామనవీ వినవా దేవా

0. శాంత :—

ఓ జగన్మాతా ప్రేమ సాయుజ్య రాజ్య
సింహా పీఠీ నివాసినీ పాలింపవా పాలింపవా
నా బాహువల్లిలో - నావలపు
పాటలో - కరిగి మరిగి జగమ్ము
మరచి తన్మయుడైన - నా ప్రియతముని
ఎదయందు నిదురించి నిదురించి
నన్ను నేనే మరచి నా గలుపు పాతునా

11. ప్రసాద్: శాంత:— (డ్యూయెట్) మాండుగర్భ: ఝంప.

ప్రసాద్ :} పండు వెన్నెల బయట పాడేటి వేళా
శాంత :} రాగాలు వనవీధి రంజిల్లు వేళా (పం)

ప్రసాద్ :— అంతరంగము సంభ్రమిం పొంగు వేళా
మేఘాలు పడకలై మెలగేటి వేళా

శాంత :— ఆకార మేలా అహంకార మేలా

ప్రసాద్ :}
శాంత :} జీవితమ్మది యేల చింతిలింగేలా

ప్రసాద్ :— ఆ కాల మీ కాలమని లేని వేళా
ఆ పొంవు మీ పుణ్యమనుకోని వేళా

శాంత :— అరూప మీరూప మనరాని వేళ
ఆనందమయముగూడి ఆ డేటివేళా

ప్రసాద్ :} ఆకారమేలా అహంకారమేలా
శాంత :} జీవితమ్మదియేల చింత లింకేలా

## 22. నావికులు :— కోరస్ సాంగ్

అందరు :—రారేలా రారేలా ఆంధ్రులింకా రారేలా
స్వతంత్రలోకం గనరేలా (రా)

ప్రసాద్ :} జననీ దాస్యపుశృంఖలయుగళము
శాంత :} ఛేదింపని మన బ్రతుకేలా

ప్రసాద్ :—కాకతి వీరుల కత్తుల తళ తళ
తెలుగు గుండెలే మరచినవా (రా)

శాంత :—తెలుగు సింగముల తీవ్ర గర్జనల్
దిగంతముల మార్మ్రోగినవే

ప్రసాద్ :—గణ గణ గణమను ఘంటారవములు
దేవతలను మేల్కొల్పినవే

ప్రసాద్ :} త్రిలింగ జననీ దివ్య పతాకం
శాంత :} తెలుగు కోటలో నిల్పుటకే

తెలుగు పౌరుషం జూపుటకే
తెల్గు జాతి నిర్మించుటకే

అందరు :—రండీ ఆంధ్రులు లెండీ వీరులు

బాలుడు :—మీ సరదువ్వే మగవారంతా కోసం
జూపే నరపతులంతా

అందరు :—లెండీ - లెండీ - యీనాడే
జై - జై - జై.

---

Printed at Rangam Bros., 25, Stringer Street, G. T., Madras.

మా రెండవ చారిత్రాత్మిక
చిత్రము

పల్నాటి యుద్ధ కథ

# మాంచాలి

మా టాకీ చిత్రాలు

హచ్చిన్స్ అండ్ నర్ రికార్డులలో వినుడు

sakhiyaa.com



sakhiyaa.com